క్లుప్తంగా

బలరామావతారంలో జనార్ధన స్వామి



ఏలూరు (ఆర్ఆర్‌పేట) : ధనుర్మాసోత్సవాల్లో భాగంగా స్థానిక అగ్రహారంలోని శ్రీ భూ, నీళా సమేత శ్రీ జనార్ధన స్వామి దేవస్థానంలో స్వామి వారికి శనివారం విశేష పూజలు చేశారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, తిరుప్పావై సేవా కాలం నిర్వహించారు. అనంతరం భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర పూజలు చేశారు. స్వామి వారికి బలరామావతార అలంకరణ చేశారు. రాత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. అర్చకుడు వంగల పవన్ కుమార్ విశేష పూజలు చేయగా, కార్యనిర్వహణాధికారి గుబ్బల రామ పెద్దింట్లరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

మాదకద్రవ్య వ్యతిరేక ఉద్యమం అభినందనీయం



పోస్టర్‌ను ఆవిష్కరించిన డీఎస్పీ శ్రీనివాసులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా 10 రోజులు ఐడియల్ యూత్ మూమెంట్ (ఐవైఎం) ఉద్యమం చేపట్టడం అభినందనీయమని డీఎస్పీ ఇ.శ్రీనివాసులు అన్నారు. సంస్థ చేపట్టిన ఉద్యమ కార్యక్రమం పోస్టర్‌ను స్థానిక డీఎస్పీ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. యువత పెడదోవ పట్టకుండా స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి ఇటువంటి జాగృతి కార్యక్రమాలు చేపట్టడం శుభ పరిణామమని శ్రీనివాసులు అన్నారు. 'మరలి రాదు ఈ జీవితం' అనే నినాదంతో ఈనెల 29 నుంచి జనవరి 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టినట్టు ఐవైఎం ఏలూరు నగర అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాష తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎస్‌కే రఫీ, సభ్యులు పఠాన్ ఖాన్, ఎస్‌కే ఆసిఫ్, ఎస్‌కే సుభాని, జోగి బాబు తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : స్థానిక అన్న, వస్త్ర, వైద్య, విద్యాదాన సమాజం సంస్థ ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ దేవదాయ శాఖ జిల్లా అధికారి సీహెచ్ రంగారావు విడుదల చేశారని ఆ సంస్థ కార్యనిర్వహణాధికారి సీహెచ్‌వీ నాగ మునేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రస్ట్ బోర్డు సభ్యులుగా ఏడుగురికి అవకాశం ఉంటుందని, వీరిలో నలుగురు ఖచ్చితంగా మహిళలు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ నుంచి ఒకరికి, బీసీల నుంచి ఇద్దరికి ప్రాతినిధ్యం లభిస్తుందని పేర్కొన్నారు. అభ్యర్థులు 20 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మాతా శిశు మరణాలను నియంత్రించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఏలూరు(మెట్రో) : జిల్లాలో మాతా, శిశు మరణాలు సంభవించకుండా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శనివారం వైద్య, ఆరోగ్య శాఖ జిల్లాస్థాయి అధికారులతో కలిసి జిల్లాలో చోటు చేసుకున్న మాతా శిశు మరణాలపై జిల్లా స్థాయి ఎండీఎస్ఆర్, సీడీఎస్ఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు చోటు చేసుకున్న శిశు మరణాల నివేదికలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన మాతా శిశు మరణాలకు కారణాలను విశ్లేషించారు. ఇలాంటి మరణాలు చోటు చేసుకోకుండా భవిష్యత్తు కార్యచరణను అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఎంహెచ్ఓ ఎస్ శర్మిష్ట, డీసీహెచ్ పాల్ సతీష్, డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేశ్వరరావు, పలువురు వైద్య అధికారులు, విజయవాడ జీజీహెచ్, అశ్వారావుపేట ప్రాంతానికి చెందిన వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికి మద్దతు ధర రూ.15 వేలు ప్రకటించాలి

ఏలూరు (టూటౌన్) : క్వింటాల్ కొబ్బరికి కనీస మద్దతు ధర రూ.15 వేలు ప్రకటించాలని ఏపీ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పవరుపేటలోని అన్నె భవన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ కొబ్బరికి కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర క్వింటాల్ మిల్లింగ్ కొబ్బరికి రూ.300, బంతి కొబ్బరికి రూ.250 పెంపుదల ఏ మాత్రం గిట్టు బాటు కాదని అన్నారు. మద్దతు ధర విషయంలో రైతులను కేంద్రం మోసగించిందని ఆరోపించారు. 2023లో మద్దతు ధర మిల్లింగ్ కొబ్బరికి క్వింటాల్ రూ.10,860 కాగా 2024లో రూ.300 మద్దతు పెంచగా రూ.11,160, బంతి కొబ్బరి క్వింటాల్‌కు రూ.11,750 కాగా 2024కు పెంచిన రూ.250తో రూ.12 వేలుగా నిర్ణయించారని తెలిపారు.

ఏలూరు నగరానికి నూతన శోభ

న్యూ ఇయర్ వేడుకలకు ముస్తాబు



పత్తేబాద మార్కెట్ ఏరియాలో విద్యుత్ వెలుగులు



కొత్తబస్టాండ్ సమీపంలో వంతెనపై విద్యుత్ కాంతులు

ఏలూరు టౌన్ : ఏలూరు నగరం కొత్త శోభను సంతరించుకుంది. నూతన సంవత్సర వేడుకలతోపాటు, రాబోమే సంక్రాంతి నేపథ్యంలో నగరాన్ని విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. నగరంలో అన్ని ప్రాంతాల్లోనూ సెంటర్ డివైడర్ల మధ్య విద్యుత్ స్తంభాలకు రంగురంగుల లైటింగ్ ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారుల్లో పలు సెంటర్లలో వాటర్ ఫౌంటేన్, పచ్చని మొక్కలతో అలంకరించిన కార్పొరేషన్ అధికారులు తాజాగా విద్యుత్ వెలుగులు విరజిమ్మేలా చేశారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని చొరవతోపాటు, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సైతం నగరాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. నగరీకరణలో భాగంగా పరిశుభ్రత, వెలుగులు అనే నినాదంతో నగరపాలక సంస్థ కొత్తతరహాలో నగరాన్ని ముస్తాబు చేస్తోంది. ఫైర్‌స్టేషన్ సెంటర్, రైల్వే ఫ్లైవోవర్ బ్రిడ్జి, రైల్వేట్రాక్ రోడ్డు, జీవీమాల్ సెంటర్ నుంచి పత్తేబాద రోడ్డు, ఎన్ఆర్ పేట, వన్‌టౌన్‌లోని కార్పొరేషన్ ప్రధాన రహదారి, కొత్తబస్టాండ్ సెంటర్, సీఆర్ఆర్ పబ్లిక్ స్కూల్ నుంచి శాంతినగర్, మినీబైపాస్ రోడ్డు ఇలా నగరంలో ప్రతి రోడ్డులోనూ సెంటర్ డివైడర్ల మధ్య విద్యుత్ స్తంభాలకు లైటింగ్ ఏర్పాటు చేయటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఆహ్లాదకర వాతావరణానికి చర్యలు



నగర ప్రజలకు మెరుగైన రీతిలో మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టాం. సెంటర్ డివైడర్ల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ లైటింగ్ తక్కువ ఖర్చుతోపాటు, విద్యుత్ తక్కువగా వినియోగం అవుతుంది. ప్రధాన రహదారుల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. ఎమ్మెల్యే ఆళ్ల నాని, నగర మేయర్ నూర్జహాన్ సహకారంతో నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నాం.

– సంక్రాంతి వెంకట కృష్ణ, నగర కమిషనర్

ఘనంగా న్యూ ఇయర్ వేడుక



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ ప్రసాద్

ఏలూరు(మెట్రో) : జిల్లా పరిషత్ ఆవరణలోని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘ భవనంలో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుక జిల్లా సంఘ అధ్యక్షుడు జి.శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. 2023 సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా తనను నియమించి, ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. 2024 సంవత్సరంలో మినిస్టీరియల్ ఉద్యోగుల కుటుంబాలు అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సంఘ క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. సీఈఓ సుబ్బారావు మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ ఐకమత్యంతో ఉంటూ, చక్కటి వాతావరణంలో పని చేయాలని సూచించారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ సీఈఓ ఎన్ నిర్మలాజ్యోతి ఉద్యోగులకు నూతన సంవత్సరం అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. జిల్లా సంఘ కార్యదర్శి సీహెచ్ గోపాలకృష్ణ, బీసీ సంఘ నాయకులు ఘంటా ప్రసాద్, జిల్లా సంఘ నాయకులు, జెడ్పీటీసీ సభ్యురాలు, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే

ఏలూరు రూరల్ : బాలబాలికల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శనివారం ఏలూరు వైఎంహెచ్ఏ హాల్లో దెందులూరు నియోజకవర్గ జోన్ ఏపీ ప్రైవేటు అన్‌ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ స్కూల్ గేమ్స్ బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల గోపన్నపాలెం వ్యాయామ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన నాలుగు మండలాల ప్రైవేటు స్కూల్స్ ఆటల పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదగా సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. ఎస్ఎస్ రాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో డీఈఓ పి.శ్యామ్‌సుందర్, పీఈటీ కాలేజ్ ప్రిన్సిపాల్ నాతాని యేలు, అపుస్మా రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ శర్మ, సలహాదారుడు కోనేరు సురేష్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎస్ శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు జి.బుల్లబ్బాయి, బోయపాటి వెంకటేశ్వరరావు, తంబి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి ఎస్ఎస్‌సీ సాయం



కిట్ల వాహనాన్ని ప్రారంభిస్తున్న బిషప్ జయరావు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏసుక్రీస్తు బోధనలకు అనుగుణంగా ఆపదలో ఉన్నవారికి సాంఘిక సేవా కేంద్రం (ఎస్ఎస్‌సీ) సాయం అందిస్తోందని ఏలూరు కథోలిక పీఠాధిపతి, సాంఘిక సేవా కేంద్రం చైర్మన్ బిషప్ జయరావు పొలిమేర అన్నారు. ఎస్ఎస్‌సీ సిద్ధం చేసిన 3,500 దుప్పట్లు, రెండు వేల కుటుంబాలకు సరిపడే నిత్యావసర సరుకులను, షెల్టర్ కిట్స్‌ను మిచాంగ్ తుపాను బాధిత ప్రాంతాల్లో పేదలకు పంపిణీ చేయడానికి ఏర్పాటు చేసిన వాహనాలను జయరావు శనివారం జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు కథోలిక పీఠం ఆధ్వర్యంలో ఏలూరులోని బిషప్ హౌస్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న సాంఘిక సేవా కేంద్రం ఏటా ఎంతోమంది అభాగ్యులకు చేయూత అందిస్తోందని, అటు ప్రకృతి వైపరీత్యాల సమయంలో, ఇటు ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్య, వైద్యం వంటి సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని కొనియాడారు. కోనసీమ, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తుపాను వల్ల సర్వం కోల్పోయిన వారికి ఈ కిట్లను అందించనున్నట్టు చెప్పారు. సాంఘిక సేవా కేంద్రం డైరెక్టర్ తాతపూడి ఇమ్మానుయేల్ మాట్లాడుతూ బాధితులను ఆదుకునేందుకు తమ సంస్థ ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఫాదర్స్ మైఖేల్, జోజప్ప, ఎస్‌టీ స్టీఫెన్, ఎన్ స్టీఫెన్, చైతన్య, రాకేష్, ఎన్.కృపానందం, జక్కుల బెనర్జీ, కొయ్యగర్ల శ్యామ్, కె.మధ్యూ, ఎన్.వీరాస్వామి, టి.బాలస్వామి, కె.ప్రభుదాసు, కె.తంబి తదితరులు పాల్గొన్నారు.

సప్తాహాల నిర్వహణ భేష్



వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న దేవదాయ శాఖ ఆర్‌జేసీ సురేష్ బాబు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావుపేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమని దేవదాయ, ధర్మాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ ఎంవీ సురేష్ బాబు అన్నారు. శనివారం ఉదయం ఆయన ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు ఆయనకు వేద ఆశీర్వచనం పలుకగా దేవస్థానం ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ తోలేటి శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసి రావు దుశ్శాలువాతో సత్కరించి స్వామి వారి ఫొటో, ప్రసాదాలు అందజేశారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం నగరానికి చెందిన వేదాంతం విష్ణు ప్రసాద్ కలియుగ సాధన అనే అంశంపై ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు. నగరానికి చెందిన ద్రోణంరాజు శైలజ భక్తి సంకీర్తనామృతం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బంగారు లక్ష్మి భాగవతారిణి రుక్మిణీ కల్యాణం అనే అంశంపై హరికథా కాలక్షేపం నిర్వహించారు.



మాదేపల్లిలో కబడ్డీలో తలపడుతున్న యువకులు



ప్రత్తికోళ్లలంకలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



ఏలూరు గాంధీనగర్ హైస్కూల్లో ..

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు



ఏలూరు గాంధీనగర్ హైస్కూల్లో బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు

ఏలూరు రూరల్: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నాలుగో రోజు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో బాలబాలికలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మాదేపల్లి, ప్రత్తికోళ్లలంక, జాలిపూడి, మల్కాపురం గ్రామాల్లో యువకులు తమ సచివాలయ జట్లు తరుపున పోటీపడ్డారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన ఈ పోటీలను సచివాలయ ఉద్యోగులతో పాటు పంచాయతీ కార్యాలయ సిబ్బంది పర్యవేక్షించారు. విజేత జట్లను వార్డు సభ్యులు, నాయకులు అభినందించారు.

దిశ యాప్‌తో మహిళలకు భరోసా



సదస్సులో మాట్లాడుతున్న దిశ పోలీస్ స్టేషన్ డీఎస్పీ మురళీకృష్ణ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): మొబైల్ ఫోన్‌లో దిశ యాప్ ఉన్న వారి వెంట పోలీసులు ఉన్నట్లేనని ఏలూరు దిశ పోలీస్ స్టేషన్ డీఎస్పీ సున్న మురళీకృష్ణ అన్నారు. శనివారం స్థానిక కేపీడీటీ హైస్కూల్ విద్యార్థినులకు దిశ యాప్, పోక్సో యాక్టు, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశాలపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మహిళల రక్షణకు ప్రథమ ప్రాధాన్యత కల్పించారన్నారు. ఒంటరిగా ప్రయాణం చేసే మహిళలు అర్ధరాత్రి సమయాల్లో తమ గృహాలకు చేరేందుకు డ్రాప్ హోం అనే ఒక వాహనాన్ని ప్రవేశపెట్టారని, డయల్ 100, దిశ నెంబర్ 112 పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 83329 59175కు వచ్చే సమాచారం మేరకు త్వరితగతిన బాధితులకు సాయం అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. దిశ యాప్‌లో ఎస్ఓఎస్ బటన్ నొక్కిన వెంటనే.. పోలీస్ కంట్రోల్ రూమ్ వారికి సమాచారం అందించిన 10 నిమిషాల వ్యవధిలో బాధితులకు పోలీసులు సాయం అందిస్తారని తెలిపారు. విద్యా సంస్థల్లో దిశ యాప్ గురించి, విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జరిగే అనర్థాలను గురించి విస్తృత ప్రచారం కల్పిస్తున్నామన్నారు. సదస్సులో దిశ పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై కాంతి ప్రియ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే నాని పుట్టిన రోజు వేడుకలు



కార్పొరేషన్ ఉద్యోగులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మేయర్ దంపతులు



దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద కొబ్బరి కాయలు కొడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఏలూరు టౌన్: ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని పుట్టినరోజు వేడుకలు నగరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ చాంబర్‌లో మేయర్ షేక్ నూర్జహాన్, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, పలువురు కార్పొరేటర్లు హాజరై కేక్ కట్ చేశారు. కార్పొరేషన్ ఉద్యోగులకు దుస్తులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నాని తన రాజకీయ ప్రస్థానంలో మూడు సార్లు ఎమ్మెల్యేగా, డిప్యూటీ సీఎంగా పనిచేసి, ప్రజలకు విశేష సేవలు అందించారని మేయర్ కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేషన్ విప్ పైడి భీమేశ్వరరావు, కార్పొరేటర్లు గరికపూడి ఇమ్మానుయేల్ జయకర్, జిజ్జువరపు విజయనిర్మల, సుంకర చంద్రశేఖర్, సబ్బన శ్రీనివాసరావు, మునగాల కేదారేశ్వరి, అద్దంకి హరిబాబు, కిలాడి జ్యోతి, జనపరెడ్డి కనకరాజేశ్వరి, మహ్మద్ ఇలియాస్ పాషా, కోఆప్షన్ సభ్యులు నీతా జైన్ తదితరులు పాల్గొన్నారు.

- ఏఆర్‌డీజీకే స్కూల్లో పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల దినేష్‌రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు, ఏలూరు అంజి ఆధ్వర్యంలో మెడికల్ బోర్డు సభ్యుడు దిరిశాల వరప్రసాద్ కేక్ కట్ చేశారు. బైక్ ర్యాలీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బీసీ సెల్ నగర అధ్యక్షుడు లక్కోజు గోపి ఆధ్వర్యంలో వన్‌టౌన్ కోటదిబ్బ ప్రభుత్వ విభిన్నప్రతిభావంతుల సమక్షంలో చిన్నారులకు భోజనాలు పెట్టారు. ఆర్ఆర్‌పేట వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు, జిల్లా యాదవ సంఘ గౌరవాధ్యక్షుడు కిలారపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టారు.
- ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు మున్నుల జాన్‌గురునాథ్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుక చేశారు.
- వైఎస్సార్ కాలనీ సచివాలయంలో పేదలకు దుప్పట్లు పంచారు. పార్టీ యువజన విభాగం నాయకులు నిడికొండ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.
- వన్‌టౌన్ ప్రాంతంలో జూయలర్స్, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ నాయకులు పైడేటి రామారావు, మధు, నంగుకూరి సత్యనారాయణ, సోమిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుక నిర్వహించారు. కార్పొరేటర్లు కర్రి శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ మోటమర్రి సదానందం తదితరులు పాల్గొన్నారు.
- జిల్లా కోర్టులోని ఏపీపీ కార్యాలయంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డీవీ రామాంజనేయులు, ఆచంట వెంకటేశ్వర రావు, సీహెచ్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాని పుట్టిన రోజు వేడుక నిర్వహించారు. జిల్లా కోర్టుల అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోనే సీతారామ్, ప్రభుత్వ న్యాయవాది బి.జగన్నాథరెడ్డి, న్యాయవాదులు హాజరయ్యారు. గస్‌బజార్ చర్చిలో పార్టీ నాయకులు పొలిమేర హరికృష్ణ ఆధ్వర్యంలో వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. దళిత క్రైస్తవులు సొంగ మధు, పాస్టర్ జాకబ్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



• నగరంపై మంచు పరదా

గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గి వీస్తున్న చల్లని గాలులు ఏలూరు నగర ప్రజలను వణికిస్తున్నాయి. ఉదయం 8 గంటల వరకు ప్రధాన రహదారులపై మంచు కమ్మేయడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నగరంపై పొగ మంచు కమ్మిన దృశ్యాలివి.

– సాక్షి ఫొటో గ్రాఫర్ / ఏలూరు

